


యూపీఎస్సీ కొత్త చైర్ పర్సన్ గా ప్రీతి సుడాన్

2లో.

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 205 గురువారం 1 ఆగస్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# జబ్బుపడిన రాయపర్తి పిహెచ్ సి

3లో

- పీహెచ్ సిలో మెడికల్ ఆఫీసర్ కొరత
- ఏరియా డాక్టర్లే నిర్వహణ చూస్తున్నారు
- పనిచేస్తున్న డాక్టర్లు ఎనిమిది మంది
- ఒకరి తర్వాత మరొకరు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు
- బాధితులకు అరాకొరాగా అందుతున్న వైద్య సేవలు
- ఆసుపత్రి చుట్టూ అపరిశుభ్ర వాతావరణం
- విషపూరిత దోమలకు కొదవలేదు
- అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వెళితే
- కొత్త సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది
- ఆసుపత్రి ప్రాంగణంలోనే పశువులు మేస్తున్నాయి
- గడువు ముగిసిన మందులు ఆసుపత్రి ప్రాంగణంలోనే
- కాల్చేస్తున్నారు
- ఈ ఆసుపత్రికి ప్రస్తుతం డిప్యూటీ డిఎంహెచ్వో ఇన్చార్జి బాధ్యతలు వహిస్తున్నారు
- అయినప్పటికీ పరిశుభ్రతకు దిక్కులేదు



## కేరళను ముందే హెచ్చరించాం..

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2లో.

## జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన



మైలారంలో పడకేసిన పారిశుధ్యం

- నివాసపు ఇళ్ళ ముందు నిలిచిన వర్షపు నీరు
- ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు



రాయపర్తి, జులై 30,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో అపరిశుభ్రత దర్శనమిస్తోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో నివాసపు ఇళ్ళ ముందే నీరునిలిచి, దోమలు వ్యాపిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని పరిస్థితితో పాటు జాతీయ రహధారిపై మురుగునీరు నిలుస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో గ్రామమంతా అపరిశుభ్రంగా తయారైంది. అపరిశుభ్రత, మురుగునీటి నిలువలు, దుర్వాసనల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడంతో రహదారులు బరదమయంగా మారి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని చెబుతున్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు ఉన్నా.. అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియని సందిగ్ధంలో గ్రామస్తున్నారు. గ్రామపంచాయతీలో సరిపడ సిబ్బంది ఉన్నప్పటికీ పారిశుధ్యం పనులు అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలను సంరక్షించాలని స్పెషల్ అధికారికి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బురద గుంతలు పూడ్చివేసిన గ్రామ పంచాయతీ

- ప్రజల సమస్యల పట్ల స్పందించడం నిజమైన జర్నలిజం
- అభినందిస్తున్న మైలారం గ్రామస్తులు

రాయపర్తి, జులై 31,(జర్నలిస్ట్ వార్త):
జర్నలిస్ట్ వార్త పత్రికలో ప్రచురితమైన మైలారంలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షికపై బుధవారం గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి, ఎంపీడీవో జి. కిషన్ స్పందించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రహదారి ప్రక్కన ఏర్పడిన గుంతలను గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ఆదేశానుసారం సిబ్బంది సహకారంతో కార్యదర్శి విజేందర్ గుంతలు పూడ్చివేశారు. సైడ్ డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా డ్రైనేజీ కాలువలు, గ్రామంలోని పలుచోట్ల బ్లీచింగ్ చేయించి జాగ్రత్త చర్యలు చేపట్టారు.

### ప్రజల సమస్యల పట్ల స్పందించడమే నిజమైన జర్నలిజం

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో లోపించిన పారిశుధ్య సమస్యలపై సమాచారం ఇవ్వగానే స్పందించి, ప్రజల పక్షాన స్పందించి ఖచ్చితమైన వార్తా కథనాలు ప్రచురితం చేసి సమస్యలు పరిష్కరించడమే నిజమైన జర్నలిజమని మైలారం గ్రామస్తులు జర్నలిస్ట్ వార్త దినపత్రికను అభినందిస్తున్నారు. ఇలాగే అనునిత్యం ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ ఖచ్చితమైన వార్తా కథనాలు ప్రచురితం చేస్తూ జర్నలిస్ట్ వార్త దినపత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నారు.

## అసెంబ్లీలో రేవంత్, సబితా లడాయి



రేవంత్ వ్యాఖ్యలపై సభలో మంటలు

పోడియం ముందు బైఠాయించిన మహిళా ఎమ్మెల్యేలు

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే

హాజరైన సీఎం రేవంత్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు



హైదరాబాద్ జులై 31,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిష్ణుదేవ్ వర్మ 1957 అగస్ట్ 15న జన్మించారు. రామజన్మభూమి ఉద్యమం సమయంలో బీజేపీలో చేరారు. 2018-2023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. జిష్ణు దేవ్ వర్మ త్రిపుర రాజకుటుంబానికి చెందిన వ్యక్తి.

# ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం



సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్

అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

### రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు

ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు

అసెంబ్లీలో కెటిఆర్ విమర్శలు



2లో.

# జబ్బుపడిన రాయపర్తి పిహెచ్ సి





## ఆసుపత్రిలో అపరిశుభ్రత

వరంగల్, జులై 31,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జబ్బు పడిన విధంగా తయారయింది. ఆసుపత్రి చెట్టు పరిసర ప్రాంతమంతా అపరిశుభ్రంగా తయారైంది. లేపుగా పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా వివిధ రకాల దోమల వ్యాప్తి వ్యాపిస్తుంది. సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే వారికి కొత్త సమస్య ఎదురయ్యే ప్రమాదం చోటు చేసుకుంది. ఆసుపత్రి ప్రాంగణంలోనే పశువుల కాపరి పశువులను మేపుతున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని పరిస్థితులను గమనించిన బాధిత వర్గాల వారు ఆశ్చర్యపోతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన మందులు వాటిపై ముద్రించిన గడు పూర్తి కావడంతో ఆసుపత్రి ప్రాంగణంలోనే కాల్చి బూడిద చేస్తున్నారు. డ్రగ్ వాసనతో ఆసుపత్రి ప్రాంగణంలోని బాధిత వర్గాలు మరింత ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. ప్రస్తుతం ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ కొరత కనిపిస్తోంది. ఇటీవల బదిలీల్లో భాగంగా ఒక్క డాక్టర్ అక్కడి విధులకు ఇష్టపడకపోవడంతో మెడికల్ అధికారి పోస్ట్ ఖాళీగా ఉంది. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ ఏరియా డాక్టర్లే చూస్తున్నారని వారు చెబుతున్నారు. ఆసుపత్రిలో ఎనిమిది మంది డాక్టర్లు ఉండగా, అందులో ఒకరోజు ఒక డాక్టర్ చొప్పున ఎనిమిది మంది వేరువేరుగా నిర్వహణ కొనసాగిస్తున్నారు. దీంతో మెడికల్ అధికారి లేని వెలితి కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. రాయపర్తి మండల పరిధిలో సమస్యల కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరైన వారికి నిరాశ మిగులుతుంది. సరైన వైద్య సేవలు అందించడానికి అనుభవం కలిగిన డాక్టర్ లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళుతున్నట్లు తెలుస్తోంది. వైద్య సేవలో నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయానికి విచ్చేస్తున్న బాధితులకు మౌలిక వసతుల కల్పన లేకపోయింది. తాగడానికి త్రాగునీరు లేదు, మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోయింది.








పనిచేయని సీసీ కెమెరా ,పరికరాలు

### గ్రామపంచాయతీ విధుల నిర్వహణ ఏది..?

రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అపరిశుభ్రంగా తయారయింది. ప్రజలకు సౌకర్యార్థం అక్కడ పరిశుద్ధ పనులు నిర్వహించాలని గ్రామపంచాయతీ వారు దృష్టి సారించకపోవడం మండల కేంద్రంలో విశేషంగా మారింది. ఇట్టి విషయమై ప్రస్తుతం గ్రామపంచాయతీ స్పెషల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్ ని వివరణ కోరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇలాంటి పారిశుద్ధ్య సమస్య తలెత్తిన సంగతి ఆయన దృష్టికి రాలేదన్నారు. ప్రస్తుతం సమాచారం తెలియడంతో గ్రామపంచాయతీ సిబ్బందిని పురమాయించి, పరిశుద్ధ పనులు నిర్వర్తించేలా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశిస్తానని వివరించారు.

### అంబేద్కర్ సంఘం నాయకులు వశపాక రాజు

రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు వశపాక రాజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు అందుబాటులో లేవన్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు గ్రామాల వారిగా సేవలందించాల్సి ఉండగా ఒకరు కనిపించడం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ప్రభుత్వ ఆసుపత్రి డిసిహెచ్ఎస్ గోపాల్**



**వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి డిసిహెచ్ఎస్ గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పత్రికల్లో ప్రచురితమవుతున్న వార్త కథనాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత వల్లే సీజనల్ వ్యాధులను నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడం అత్యవసరమని వివరించారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని అనేకమంది అనారోగ్య సమస్యలతో తమ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాలవారీగా తలెత్తిన జ్వరాల కారణంగా వైద్య సేవల కోసం ఆసుపత్రికి వస్తున్నారని అన్నారు. వచ్చినవారికి ఇలాంటి అనారోగ్య సమస్య ఉన్నప్పటికీ సరైన వైద్య సేవలు అందించడంతోపాటు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత మందులు అందజేయడం జరుగుతుందన్నారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి సామర్థ్యం 80 పడకలు కావడంతో కాస్త అనారోగ్య సమస్యతో వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీలుగా ఉంటుందన్నారు.

**నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వారి అనుభవం**

నర్సంపేట నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన మూడు సంవత్సరాల ఆరు నెలలు సూపరింటెండెంట్ బాధ్యతలు నిర్వర్తించినట్లు తెలిపారు. సంవత్సరం ఆరు నెలల క్రిందట వారికి ప్రమోషన్ వర్తించి డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు నిర్వర్తించినట్లు వివరించారు. అదే ఆసుపత్రిలో ఆయనకు ఐదు సంవత్సరాలుగా అనుభవం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలం పాటు ఆసుపత్రికి కావలసిన మౌలిక వసతులను కల్పన కోసం వారు కృషి చేసినట్లు తెలిపారు.

**ఆసుపత్రిలో 23 మంది వైద్యులు ఉన్నారు**

ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రిలో 23 మంది వైద్యులు విధులు నిర్వహించినట్లు తెలిపారు. 80 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన బాధితుల పట్ల అప్రమత్తమై మెరుగైన వైద్య సేవలు అందించినట్లు వివరించారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బదిలీల్లో భాగంగా ఆయన పరిధిలోని నర్సంపేట, వర్ధన్నపేట ఆసుపత్రులలో కొంతమంది డాక్టర్లు, స్టాఫ్ బదిలీపై వెళ్లారని చెప్పారు. నర్సంపేట ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మనోజ్ లాల్ బదిలీపై ములుగు ఆసుపత్రికి వెళ్లారని తెలిపారు. వర్ధన్నపేట ఆసుపత్రికి చెందిన సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి బదిలీపై నర్సంపేట ఆసుపత్రికి చేరుకుని బుధవారం బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరిధిలో నర్సంపేట, వర్ధన్నపేట ఆసుపత్రులలో బాధ్యతలు నిర్వర్తించిన ప్రతి డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.



# ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి సభకు తరలించే ఏర్పాట్లు చేయాలి






వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త): ఆగస్ట్ 2వ, తేదీన ఎల్ బి స్టేడియంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను జిల్లా నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో జిల్లాలోని 13 మండలాలలో విద్య, మైనారిటీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలలో పదోన్నతి పొందిన సుమారు 634 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి ఒక బస్సు చొప్పున టీజీ ఆర్టీసీ బస్సులలో డ్రైవర్, అటెండెంట్, ఏఎన్ఎం, పోలీస్ ఉండేలా చూసుకోవాలన్నారు.

ఆగస్టు 2న 2 బస్సులు నర్సంపేట మండల కేంద్రం నుండి ఉదయం 6 గంటలకు, 12 బస్సులు ఉదయం 7 గంటలకు వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం నుండి బయలుదేరేలా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, టీజీ ఆర్టీసీ డిపో 1 మేనేజర్ మోహన్ రావు, జిల్లా రవాణా అధికారి లక్ష్మీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంఈఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు

**- అలాంటి వాటికి ఎవ్వరూ రెస్పాండ్ కావద్దు**

**- వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారని బుధవారం వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ సత్య శారదా దేవి మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 94784977145 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరుతూ పలువురికి మేసేజ్‌లు పంపించారు. నేరగాళ్ల ప్రయత్నం గమనించిన కలెక్టర్ సత్య శారదా దేవి తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు.

పై నంబర్ మోసపూరితమైనదిగా తెలిపారు. దయచేసి ఆ నంబర్ నుంచి ఏ మేసేజ్ వచ్చినా జవాబు ఇవ్వొద్దన్నారు. ఆ నంబర్ ని వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ప్రతి ఒక్కరినీ కోరారు. కలెక్టర్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆట కట్టించేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

# గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి




వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త): సామాజిక ఆర్థిక ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాలు పాత్ర ముఖ్యమైందని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు దోహద పడతాయన్నారు. జిల్లా గణాంక దర్శినిలో జనాభా వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, నీటి వనరులు, పంటలు, కమ్యూనికేషన్, బ్యాంకింగ్ ఫైనాన్స్, లోకల్‌బాడీ, ఇండస్ట్రీస్, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉన్నాయనిన్నారు. గణాంక దర్శినిలో అన్ని శాఖల జిల్లా గణాంక వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందా రాజన్, జెడ్పిసీఈఓ రామిరెడ్డి, డీఈఓ వాసంతి, ఆర్డీఓ కృష్ణవేణి, గణాంక అధికారి ఉషారాణి, ఉప గణాంక అధికారి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## టికేఎస్ రాష్ట్ర కమిటీ పేద ప్రజల హక్కులకోసం పనిచేస్తుంది

**- జిల్లా జనరల్ సెక్రటరీ సుధాకర్**



వరంగల్, జులై 31,(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం బుధవారం వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్ బుధవారం (టికేఎస్) జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన, శ్రామికుల పక్షాన తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ నిలుస్తుందన్నారు. సంగటిత, అసంఘటిత కార్మికులు 80 శాతం ఉన్నారని తెలిపారు. పేద ప్రజలు అన్ని రంగాలలో పనిచేస్తున్న వారి హక్కుల కోసం నిరంతరం తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ 33 జిల్లాలలో జెండా ఎగరవేయడానికి ఆయా జిల్లా కమిటీలకు రాష్ట్ర కమిటీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దెల కుమారస్వామి, మేకల మొగిలి, గాలి బిక్షపతి, సిహెచ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉర్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

**- రోగులకు మెరుగైన సేవలు అందించాలి**
**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**
**- డాక్టర్, ఫార్మసీస్ట్ లకు షోకాజ్ నోటీసులు జారీ**




వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి రంగశాయిపేట యుపిహెచ్ సి, ఉర్స్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహణకు సంబంధించిన రికార్డులు కలెక్టర్ పరిశీలించారు. రంగశాయిపేట యుపిహెచ్ సి లో డాక్టర్, ఫార్మసీస్ట్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు గైర్హాజరు కావడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఎంహెచ్ఓ అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆసుపత్రిలోని మందులను పరిశీలించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అనంతరం ప్రభుత్వ సికేయం ఆసుపత్రికి అనుసంధానమైన ఉర్స్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించగా అక్కడా డాక్టర్ అందుబాటులో ఉండకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సికేయం పర్యవేక్షకులకు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, డాక్టర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించండి

**- జిల్లాలో 3600 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం**
**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



వరంగల్ బ్యూరో, జులై 31,(జర్నలిస్ట్ వార్త): ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల సమీపంలోని రామచంద్రపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆయిల్ ఫామ్ మొక్కలను నర్సరీల్లో విస్తృతంగా పెంచుతున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని నిర్దేశించినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడి తో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశం ఉందన్నారు. పంట కాపునకు వచ్చిన తర్వాత ఏడాదిలో ఎకరానికి లక్ష రూపాయల వరకు లాభం వస్తుందని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా, అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంట సాగుపై దృష్టి సాధించాలని సూచించారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాల గురించి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తుందన్నారు. రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ సాగు చేసేలా ఏఈఓలు రైతులకు వివరించాలని కలెక్టర్ కోరారు. వారి వెంట జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ జిఎం సతీష్, ఉద్యానవన శాఖ అధికారులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులని బీసీఏలోకి మార్చాలి

**- తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత**

చెన్నారావుపేట, జులై 31,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ




తహశీల్దార్ కి బుధవారం ముదిరాజులు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు హంస విజయరామరాజు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ఆదేశానుసారం ముదిరాజులను బిసిడి నుండి బిసిఏలోకి మార్చాలని తహశీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మత్స్య సహకార సంఘం ఛీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, చింతకాయల నరేందర్, హంస నరేశ్, ముత్యం రాజు, లక్క కుమారస్వామి, హంస సాంబయ్య తదితరులు పాల్గొన్నారు



# అన్నారం దర్గాలో కాంట్రాక్టర్ దే రూలింగ్..!

**- హుండీ కానుకలపైనే ప్రత్యేక దృష్టి..? - అన్నారం దర్గా పరిధిలో పడకేసిన పారిశుధ్యం**
**- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నా భక్తులు - పట్టించుకోని వర్క్ బోర్డు అధికారులు**






పర్వతగిరి, జులై 31,(జర్నలిస్ట్ వార్త):
పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో ఏదైనా కాంట్రాక్టరే రోలింగ్ చేస్తారు. కోట్ల రూపాయలతో టెండర్ వేసి దర్గాలో ఆధిపత్యాన్ని చేజిక్కించుకున్నారు. దర్గా పరిధిలో ఏం చేయాలన్నా వారే నిర్ధారించాలి. భక్తితో దర్గాకు వస్తున్న వారికి మౌళిక వసతులు అందుబాటులోకి తీసుకురాలేదు. దర్శనం కోసం దార్గాకి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చుకోవడానికి అందుబాటులో ఫ్రిజ్ ఏర్పాటు చేశారు. దాహం తీర్చుకోవడానికి కుళాయి వద్ద నీటి సరఫరా లేదు.

అక్కడ ప్రశ్నించేందుకు భక్తులకు ఎలాంటి అవకాశం లేకపోయింది. అందుకు నిదర్శనంగా దర్గా వద్ద కేవలం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మాత్రమే అంటారు. కాంట్రాక్టర్ కనించే అవకాశం ఉండదు. సమాధానం ఇచ్చే వారులేక ప్రశ్నించినా ప్రయోజనం ఉండదని ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు. దర్గా వద్దకు వచ్చే భక్తులు చెల్లించే కానుకలపైనే నిర్వాహకులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారు తప్ప, పరిశుభ్రత పనులపై పట్టింపు చేయడం లేదన్న వాదన వినిపిస్తోంది. అందుకు నిదర్శనంగా స్నానల ఘట్టం వద్ద పేరుకుపోయి పడకేసిన చెత్త, వ్యర్థపదార్థాలు దర్శనమిస్తున్నాయి. దర్శనార్థం దర్గాకు వచ్చే భక్తులకు దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. భక్తితో వచ్చిన కారణంగా నిర్వాహకుల నిర్లక్ష్యం తప్పక భరించాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. ఇట్టి విషయమై భక్తులకు ఎదురవుతున్న సమస్యలపై వర్క్ బోర్డు అధికారులు స్పందించి, సమస్యల నిర్మూలనకై చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీల నిర్లక్ష్యం

**- యూత్ సభ్యుల ప్రోత్సాహం- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని పంచాయితీలు**
**- గ్రామాల్లో ఇప్పటివరకు బ్లీచింగ్ చేయలేదు - స్పెషల్ అధికారి పరిపాలనకు నిదర్శనమిది - స్థానికులు సాధు నర్సింగరావు**



**చెన్నారావుపేట, జులై 31,(జర్నలిస్ట్ వార్త):**
చెన్నారావుపేట మండల పరిధిలో గ్రామ పంచాయతీలు పారిశుధ్యం పనులపై నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకు నిదర్శనంగా గ్రామీణ ప్రాంతాలు, తండాలలో అపరిశుభ్ర వాతావరణం అలుముకుంటుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. దాదాపుగా 70 శాతం మంది సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. వ్యాధులు వ్యాపించిన వారు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూనే ఉన్నారు. ఇలా సీజనల్ వ్యాధుల భారీన పడిన ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, అసలేమీ పట్టనట్లుగా గ్రామపంచాయతీ నిర్వాహకులు నిర్లక్ష్యం వహించడం విశేషం. గ్రామ పంచాయతీ వారు పట్టింపు చేయడం లేదని, చెన్నారావుపేట మండలానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఎస్సీ కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలపై తమ సొంత డబ్బులతో గడ్డి మందు పిచికారి చేయించి ప్రజలకు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిపాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపి స్తున్నారు. అందువల్లే గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం సమస్య ప్రధానంగా తయారైందంటున్నారు. పేరుకుపోయిన పారిశుధ్యం కారణంగా దోమలు అధిక సంఖ్యలో వ్యాపిస్తున్నాయని చెబుతున్నారు. ఇప్పటివరకు చాలామంది గ్రామీణ ప్రాంతాలవారీగా విష జ్వరాల భారీల పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తి చెన్నారావుపేట ఇబ్బంది పడుతున్నారని యూత్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు నివారించే కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. స్పెషల్ అధికారి పరిపాలనలో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్న కారణంగా గ్రామస్తుల సహకారం ఉంటే, ప్రజా పరిరక్షణ కార్యక్రమాలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మాదాసి ప్రవీణ్, కార్యదర్శి బొమ్మలాంటి సాగర్, గ్రామస్తులు రమేష్, సమ్మయ్య, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, బారపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలతో ప్రాణాలు పోతున్నాయి..

విష జ్వరాల వ్యాప్తితో ప్రజల ప్రాణాలు పోతున్నాయి, అనేకమంది ఆసుపత్రుల పాలై చికిత్స పొందుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పేరుకు పోయేక సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్ బాధ్యతలు ముగిసిన తరువాత ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థ కొనసాగించాలని ప్రత్యేక అధికారుల పాలన తీసుకువచ్చింది. పరిశుద్ధం సమస్యతో గ్రామీణ ప్రాంతాలు ఇబ్బంది పడుతున్నారని సమాచారం ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ పరిపాలనా అధికారులు పారిశుధ్యం పనులపై ఎందుకు పట్టింపు చేయడం లేదన్న విషయం చర్చనీయాంశమైంది.

## గ్రామాల్లో ఇప్పటివరకు బ్లీచింగ్ చేయకపోవడం దుర్మార్గం

**- సాదు నర్సింగరావు**



గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. అధికంగా పిచ్చి మొక్కలు, రోడ్లు మొత్తం బురదమయంగా మారాయని స్థానికులు సాధు నర్సింగరావు అన్నారు. పెంట కుప్పలు, దిబ్బలతో దోమలు, ఈగలు అధికంగా చేరి డెంగ్యూ, మలేరియా జ్వరాలకు దారి తీస్తోందన్నారు. ఇప్పటి వరకు గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ లేకపోవడం, ఎలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ప్రత్యేక పాలనపై వారు విమర్శ చేస్తున్నారు.





# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# విడుదలకు సిద్ధంగా రెండు భారీ సినిమాలు

## 15న రానున్న డబుల్ ఇస్మార్, మిస్టర్ బచ్చన్







రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ-డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి-రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.


# టాలీవుడ్ కి ఏం కావాలో తెలుసుకుని వచ్చినట్టుంది

టాలీవుడ్ లో సక్సెస్ అవ్వడం అంటూ జరిగింది అంటే ఆ హీరోయిన్ కి పాన్ ఇండియా రేంజ్ రావడం పక్కా.. ఎక్కడ నంచి వచ్చినా సరే తెలుగులో స్టార్ సినిమా ఛాన్స్ అందుకుంటుంది అంటే చిన్నగా ఆ హీరోయిన్ సౌత్ లో టాప్ ప్లేస్ కి వెళ్తుంది. అక్కడ నుంచి బాలీవుడ్ లో కూడా ఛాన్సులు అందుకుంటుంది. అందుకే హీరోయిన్స్ అంతా కూడా టాలీవుడ్ ఆఫర్ అనగానే మరో మాట మాట్లాడకుండా ఓకే చేస్తారు. ఈ క్రమంలో కరెక్ట్ గా టాలీవుడ్ లో ఎలా ఉండాలి.. ఇక్కడ ఆడియన్స్ కు ఏం కావాలి అని తెలుసుకుని మరీ అడుగు పెట్టింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ లాంటి హీరో సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ అంటే అది చాలా లక్కీ అన్నట్టే లెక్క. అది కూడా హరీష్ శంకర్ లాంటి డైరెక్టర్ సినిమా అంటే ఇక నో డౌట్ అన్నట్టే. తన సినిమాలో నటించిన హీరోయిన్స్ కి మంచి లైఫ్ ఇస్తూ వారి ఇమేజ్ డబుల్ అయ్యేలా చేస్తాడు హరీష్ శంకర్. అలాంటి హరీష్ శంకర్ డైరెక్షన్ లో మాస్ రాజా రవితేజ హీరోగా చేస్తున్న సినిమాతో తెలుగు తెరకు పరిచయమవుతుంది భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో రెండు ప్రాజెక్ట్ లు చేసి సందడి చేసిన అమ్మడు టాలీవుడ్ నుంచి ఆఫర్ అనగానే నెక్స్ట్ థాట్ లేకుండా ఓకే చెప్పేసింది. తెలుగులో మాస్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్స్ కు మంచి పాపులారిటీ ఉంటుంది. మిస్టర్ బచ్చన్ తో యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే గ్లామర్ విషయంలో కూడా తగ్గలేదనిపిస్తుంది భాగ్య శ్రీ బోర్స్. హరీష్ టేకింగ్ భాగ్య శ్రీ అందాలు రవితేజ మాస్ మేనియా ఇది చాలు ఆడియన్స్ పండగ చేసుకుంటారు. ఈమధ్యనే మిస్టర్ బచ్చన్ టీజర్ రిలీజ్ టైం లో డ్యాన్స్ తో కూడా ఆడియన్స్ ని మెప్పించే ప్రయత్నం చేసింది భాగ్య శ్రీ. సో ఇక్కడ తన కెరీర్ సెట్ చేసుకోవాలని గట్టిగా ఫిక్స్ అయ్యే అమ్మడు వచ్చిందని ఆమె చేస్తున్న యాక్టివిటీస్ వల్ల తెలుస్తుంది. మిస్టర్ బచ్చన్ సెట్స్ మీద ఉండగానే విజయ్ దేవరకొండతో ఛాన్స్ అందుకుంది. మిస్టర్ బచ్చన్ అనుకున్న విధంగానే హిట్ పడితే మాత్రం అమ్మడికి మరిన్ని ఛాన్సులు వస్తాయి. సో కరెక్ట్ టైం లో కరెక్ట్ సినిమాతో భాగ్య శ్రీ టాలీవుడ్ ఎంట్రీ అమ్మడి కెరీర్ గ్రాఫ్ ని ఒక రేంజ్ కి తీసుకెళ్తుందని చెప్పొచ్చు.




# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

## సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం




నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేసథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.

# మళ్లీ ట్రాక్ పైకి శ్రీను వైట్ల .. 'విశ్వం' మేకింగ్ వీడియో రిలీజ్!




ఒకప్పుడు వరుస హిట్లను నమోదు చేస్తూ వచ్చిన శ్రీను వైట్లకి ఆ తరువాత కాలం కలిసి రాలేదు. వరుస పరాజయాలు పలకరిస్తూ వచ్చాయి. 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' ఫలితం కూడా ఆయనను నిరాశపరిచింది. ఆ తరువాత ఆయన నుంచి ఇంతవరకూ సినిమా రాలేదు. ఇప్పుడు గోపీచంద్ హీరోగా ఆయన ఒక సినిమా చేస్తున్నాడు.శ్రీను వైట్ల - గోపీచంద్ కాంబినేషన్లో 'విశ్వం' సినిమా రూపొందుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కొంతసేపటి క్రితం ఈ సినిమా మేకింగ్ వీడియోను వదిలారు. ఈ సినిమాను భారీ బడ్జెట్ తోనే నిర్మిస్తున్నారనే విషయం ఈ వీడియోను బట్టి తెలుస్తోంది.భారీ యాక్షన్ సీన్స్ ఉన్నాయనీ .. విదేశాల్లోనే ఎక్కువ భాగం చిత్రీకరణ జరుపుకుంటుందనే విషయం అర్థమవుతోంది. ఇక మరోసారి ట్రైన్ లో కామెడీ ఎపిసోడ్ ను శ్రీను వైట్ల ప్లాన్ చేశాడని తెలుస్తోంది. కావ్య థాపర్ కథానాయికగా అలరించనుంది. అటు శ్రీను వైట్ల .. ఇటు గోపీచంద్ ఇద్దరికీ ఈ సినిమా హిట్ తెచ్చిపెడుతుందేమో చూడాలి.